RNI : APTEL / 2023 / 89152

1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖి

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 31 january 2025 PAGES : 8 PRICE : 5/-



### కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

## దిశగా ముందడుగు

- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ
- ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.
- లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు

**కర్నూలు**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టుకు కావాల్సిన స్థలం కోసం వసతుల అధ్యయనం చేశారు. అన్ని వసతులు ఉండే స్థలం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు అనంతరం జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. కాగా.. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1937 నుంచి సీమ ప్రజల హృదయాల్లో ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా - మిగతా3లో

### ఏపీలో భారీ పెట్టుబడులకు

# పచ్చజెండా



- రూ.44,776 కోట్ల పెట్టుబడులు..
- 20 వేల మందికి ఉద్యోగాలు
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలి

**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) 3వ సమావేశం గురువారం నిర్వహించారు. ఇందులో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ.44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చలు జరిపి - మిగతా3లో



## బడ్జెట్‌కు అంతా రెడీ!

- రేపు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మల సీతారామన్
- మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు
- వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన
- ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషణ
- సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం

# అమల్లోకి వాట్సాప్ గవర్నెన్స్

### దేశంలోని మొదటి సారిగా 'మన మిత్ర' పేరుతో శ్రీకారం

### ఈ 95523 00009 వాట్సప్ నంబర్‌తోనే సర్టిఫికెట్లు పొందవచ్చు

### తొలి విడతగా అందుబాటులోకి 161 రకాల సేవలు

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి**

దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంది. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. తొలి దశలో మొత్తం 161 రకాల పౌర సేవలను ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. తొలి విడతలో దేవాదాయ, ఇంధన, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలవుతాయి. వాట్సప్ సేవలతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి - మిగతా3లో



## మహాకుంభమేళలో అగ్ని ప్రమాదం

- మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి.
- జనవరి 19న తొలి అగ్నిప్రమాదం
- ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం
- మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభమైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు





## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు

- ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన అతిషి
- బీజేపీ చేసిన తప్పులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ
- అతిషి ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం






## చట్టానికి ఎవరూ అతీతులు కారు

- మహిళా ఐపీఎస్ దంపతుల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!
- ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలి
- ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచన
- ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నాం

# ఏపీలో భారీ పెట్టుబడులకు పచ్చజెండా

-మొదటిపేజీ తరువాయి

సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి తెలిపారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

రూ.2 వేల కోట్లతో అనంతపురంలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు టాటాపవర్‌కు పచ్చజెండా ఊపారు. కాకినాడలో ఫెర్టిలైజర్ ప్లాంట్ విస్తరణకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అనుమతి లభించింది. రూ.1535 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అలెప్‌కు రూ.305 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు అనుమతి లభించింది. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం పడింది. పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సీఎం సూచించారు. దావోస్‌లో ఆసక్తి చూపిన డీపీ వరల్డ్, ఏపీ ముల్లర్ మార్ష్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.



గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలని తెలిపారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సీఎం సూచనలు చేశారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి శ్రీనివాస వర్మకు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు.

దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్థ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు.

2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**రూ. 11,440 కోట్లు ప్యాకేజీ**

మొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్ధవంతంగా పనిచేయడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శించామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోం**

ఈ సంవత్సరాంతంలోగా ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోమని అన్నారు. ప్లాంట్‌ను ఎలాగైనా పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సెయిల్‌లో కలపడమా, ప్రభుత్వ పరంగా నడపడమా అనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు.

**చంద్రబాబు, లోకేష్‌లపై ప్రశంసలు**

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై కేంద్రమంత్రి కుమారస్వామి ప్రశంసల వర్షం కురిపించారు. ఆంధ్ర డైనమిక్ సీఎం చంద్రబాబు, యంగ్ లీడర్ లోకేష్ అని అభివర్ణించారు. ఎన్నో సార్లు స్టీల్ ప్లాంట్ విషయంపై తనతో వారు చర్చించారని చెప్పారు. ప్లాంట్‌ను ఎలా పరిరక్షించాలనే అంశంపై ఎన్నోసార్లు తనతో మాట్లాడారని కేంద్రమంత్రి కుమారస్వామి గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కలిసి విశాఖ ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రయత్నాలు చేశారని గుర్తుచేశారు. చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరి విజ్ఞప్తి మేరకు ప్యాకేజీకి అంగీకరించారని ని కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు.

# నామినేటెడ్ పోస్టులకు కండిషన్స్

**విజయవాడ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికే రెండు విడతల్లో దాదాపు 80 పోస్టులను భర్తీ చేసిన సీఎం చంద్రబాబు..ఇప్పుడు మిగిలిన నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 11వందల ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్న చంద్రబాబు..పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని..పనితీరు ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు చంద్రబాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు పార్టీ..క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.టీడీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జిలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఇక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు సీఎం. ఎమ్మెల్యేలం..ఎంపీలం అయిపోయాం కాబట్టి ఇక కార్యకర్తలతో పనిలేదని అనుకోవద్దని.. కష్టపడిన క్యాడర్, లీడర్‌కు న్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులు భర్తీ ఉండాలన్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది కూటమి సర్కారు. అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పలు కీలక శాఖల కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారుఇలా ఆశావహులు లిస్ట్ చాలా పెద్దగా ఉంది. కూటమిలోని మూడు పార్టీల నుంచి నామినేటెడ్ పోస్ట్ కోసం పోటీ పడుతున్న నేతలు..ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలు, టికెట్ త్యాగం చేసిన లీడర్లు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారు..పార్టీ పదవుల్లో కీలక పోస్టులు దక్కించుకునేదెవరో మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది



## అమల్లోకి వాట్సప్ గవర్నెన్స్




-మొదటిపేజీ తరువాయి

పలకనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని పౌరులకు చేరవేయాలంటే ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశాలు పంపిస్తుంది. ఒకేసారి కోట్ల మందికి ఈ సమాచారం చేరుతుంది. వరదలు, వర్షాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతులు, వైద్యారోగ్య, వ్యవసాయ, అత్యవసర, పర్యాటక, మౌలిక వసతుల అభివద్ధి సమాచారం వంటివి అందిస్తారు. ప్రజలు వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే.. ఈ వాట్సప్ నంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ వస్తుంది. అందులో పేరు, ఫోన్ నంబర్, చిరునామా తదితరాలు పొందుపరిచి, వారి వినతిని టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరి వద్ద ఉంది అనేది పౌరులు తెలుసుకోవచ్చు. ఎలాంటి సమస్యనైనా ఇక్కడ విన్నవించొచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హతలు, ఆయా పథకాల ద్వారా కలిగే లబ్ధి తదితర అంశాలన్నింటి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి, తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. మీకు కావాల్సిన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని.. టికెట్లు, వసతి సహా అన్నీ బుక్ చేసుకోవచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్లు, వసతి బుక్ చేసుకోవడం, విరాళాలు పంపటం వంటివి చేయొచ్చు. అదేవిధంగా ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్.. ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి చేసిన దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవచ్చు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, సర్వీసు, రిఫండ్, ఫీడ్‌బ్యాక్ తదితర సేవలు దీని ద్వారా పొందవచ్చని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ముందడుగు




-మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలుగా స్వప్నంగానే మిగిలిపోయింది. కర్నూలులో 'హైకోర్టు బెంచ్' ఏర్పాటు చేస్తాం అంటూ 'ప్రజాగళం' సభలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు ప్రారంభించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది.

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సంచలన లేఖ..




**విజయవాడ:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. రేపటి నుంచి ప్రారంభం అయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక హోదాపై పట్టుబట్టాలని డిమాండ్ చేశారు. హోదానే రాష్ట్ర అభివృద్ధికి సంజీవని... హోదాతోనే సంపద సృష్టి అని తెలిపారు. ఏపీ అప్పుల్లో ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని.. హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కోసం కేంద్రం వద్ద దేహి అని ప్రాధేయపడవద్దని చెప్పారు. హోదా ఉంటే కేంద్రమే 30 శాతం నిధులు రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంటుందని ఇప్పటికైనా తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దావోస్‌ల చుట్టూ తిరగడం కాదని.. హోదాతో రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడతాయని గ్రహించాలని అన్నారు. పరిశ్రమలకు భారీగా రాయితీలు, వందశాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఉటుందని చెప్పారు. వందశాతం ఇన్ కం టాక్స్ రాయితీలు ఉండటంలో పరిశ్రమలు రెక్కలు కట్టుకొని రాష్ట్రానికి వస్తాయని,, దీంతో లక్షల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పుకొచ్చారు. పన్ను రాయితీలతో అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు. సగం ధరకే విద్యుత్ పంపిణీ జరుగుతుందన్నారు. ఇప్పటికే హోదా సాధించుకున్న రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధి 400 రెట్లుగా ఉందని గుర్తుచేశారు. ఇన్ని లాభాలు హోదాతో సాధ్యం అవుతుంటే.. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఉంటే.. ఎంత అభివృద్ధి అవుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసహరించుకోవాలని అన్నారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే అవకాశం మీకు ఉన్నప్పుడు.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న మోదీ.. రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31 నుంచి జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి ఎంపీలు తమ గళం విప్పాలని అన్నారు. పదేళ్లు హోదా ఇస్తామని ఇచ్చిన మాట మీద ప్రధాని మోదీని నిలదీయాలని చెప్పారు. హోదా ఇవ్వకపోతే కేంద్రానికి ఇచ్చిన మద్దతును తక్షణం ఉపసంహరించుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని వైఎస్ షర్మిల హెచ్చరించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# బాలికలకు స్వేచ్ఛ, సాధికారత అత్యంత ప్రాధాన్యం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 30)
బాలికలకు స్వేచ్ఛ, సాధికారత అత్యంత ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగానే జిల్లాలో "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. బాలల హక్కుల చట్టాలపై గురువారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఎంపీడీవోలు, ఎంపీఈవోలు, సీడీపీవోలు, అంగన్వాడి సూపర్వైజర్‌లకు నిర్వహించిన డివిజన్ స్థాయి అవగాహన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వెంకట్ సహదిత్ త్రివినాగ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో బాలల సమగ్ర ఎదుగుదలకు, ముఖ్యంగా బాల్య వివాహాలను నివారించి సాధికారత దిశగా బాలికలు ఎదిగేలా "బంగారు బాల్యం" కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం స్థాయి నుంచి బాలల బంగారు భవిష్యత్తుకు ప్రథమ స్థానంలో ప్రకాశం జిల్లా ఉండేలా మార్పు తీసుకురావాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ దిశగా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టరు ప్రస్తావించారు. బాలికల ఆరోగ్యం, సంతోషం, సురక్షిత, సాధికారత లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో గ్రామ, మండల, డివిజన్. జిల్లా స్థాయిలో బంగారు బాల్యం కమిటీలను నియమించామన్నారు. విద్యార్థినుల డ్రాపవుట్స్ నివారించడంతోపాటు బంగారు బాల్యం కార్యక్రమం పై వారికి అవగాహన కల్పించేలా జిల్లాలోని ప్రతి స్కూల్ లో ఒక టీచర్ ను నోడల్ ఆఫీసర్ గా

4

# కంటైనర్‌లో తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న బాధితులు

## కె బిట్రగుంట సమీపంలో కంటైనర్‌తో పాటు మూడు వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు

## సాంకేతిక పరిజ్ఞానంతో కార్ల అక్రమ రవాణా గుట్టురట్టు

## సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టిన సిఐ హాజరత్తయ్య




(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 30)
నేరం చేసేవాడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఎక్కడో ఒక చోట చిక్కిపోతాడు అన్న సామెతను నిజం చేస్తూ జులాయి సినిమా తరహాలో కంటైనర్‌లో కార్లు తరలిస్తున్న ముఠా గుట్టును హైవే మొబైల్ పోలీస్ సహకారంతో యజమాని స్నేహితులు పోలీస్‌లకు అప్పగించారు. ఇంత కాలం 16వ నంబర్ జాతీయ రహదారిని అడ్డాగా చేసుకుని రేషన్ బియ్యం, గంజాయి దొంగతనాలు, వాహనాల అపహరణ హత్యలకు పాల్పడే ముఠాలు, చోరీ ముఠాలకు భిన్నంగా కంటైనర్‌తో అపహరించిన కార్లు రవాణా చేసే ముఠా భయాందోళన కలిగిస్తుంది. హైదారాబాద్ గీతం హుండాయ్ షోరూంలో జూమ్ యాప్ ద్వారా రెండు రోజుల క్రితం కారు బుక్ చేసుకున్నామని రెండు రోజులుగా సమాచారం లేక పోవడంతో కారు గురించి విచారించి ఆందోళనకు గురయ్యానని కారు యజమాని స్నేహితుడు సుమంత్ వెల్లడిస్తున్నారు. వాస్తవాలు ఎలావున్నా కంటైనర్ ద్వారా కార్లు అపహరణ సంఘటన సింగరాయకొండలో చర్చ నియాంశమైంది. రెండు రోజుల క్రితం కొనుగోలు చేసిన కారు అదృశ్యం కావడంతో ఆందోళన చెంది కారుకి ఉన్న జిపిఎస్ సాంకేతిక పరిజ్ఞానంతో హైదారాబాద్ నుండి చెన్నైకి బయలు దేరారు. దానిలో భాగంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధిలోని జరుగుమల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో 16 వ నంబర్ జాతీయ రహదారి పై కలికవాయ బిట్రగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద హైవే పోలీస్ సాయంతో కారు అపహరణకు గురైన కారు అక్రమంగా తరలిస్తున్న కంటైనర్‌ని పట్టుకుని పోలీస్‌లకు అప్పగించారు.

జులాయి సినిమాలో కంటైనర్ ద్వారా నగదు తరలిస్తూ పట్టుబడిన విధంగా కొత్త తరహాలో కార్లు అపహరించి కంటైనర్ ద్వారా తరలిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. కంటైనర్ ద్వారా అపహరించిన కార్లు





4

# గంజాయి విక్రయదారులు అరెస్ట్ 340 గ్రాముల గంజాయి స్వాధీనం

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

## డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 30)
కనిగిరి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. గురువారం ఆయన డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు కనిగిరి (తరువాయి 4లో...)



# వైసీపీ పాలనలో అవినీతికి పాల్పడిన వారికి శిక్ష

## జగన్‌మోహన్‌రెడ్డి లక్ష కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)
వైసీపీ పాలనలో అవినీతికి పాల్పడిన వారందరికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. గాంధీ వర్ధంతి పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని మంత్రి స్వామి తెలిపారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డితో సహా వైకాపా నేతలంతా అవినీతికి కాదేదీ అనర్హం అన్న రీతిలో దోపిడీకి పాల్పడ్డారని తెలిపారు. ల్యాండ్‌కు సంబంధించి ఫ్రీ హెూల్డ్ ఎందుకు చేశారు. ఆ తర్వాత దానిని సడన్‌గా రిజిస్ట్రేషన్ చేయడాన్ని చూస్తే వారి అవినీతి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. (తరువాయి 4లో...)

# దివ్యాంగులకు అండగా ఉంటా

## ఎమ్మెల్యే ఉగ్ర

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 30)
దివ్యాంగులకు అండగా ఉండి, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో అలింకో సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల సర్టిఫికేట్ల పరిశీలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగులకు రాయతీలు కల్పించడంలో ముందుంటారన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని దివ్యాంగుల సర్టిఫికేట్ల పరిశీలన, పరికరాల పంపిణీ కార్యక్రమంలో 500 మంది దివ్యాంగులు హాజరయ్యారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళు, బ్యాటరీ సైకిళ్ళు, వీల్ ఛైర్స్, చేతి కర్రలు, సంక కర్రలు, చెవిటి మిషన్లు, కాలిఫర్ పరికరాలు అందించేందుకు సర్టిఫికేట్లు (తరువాయి 4లో...)





# సమస్యల పై కాలయాపన చేస్తే సహించం

## కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, కొనకనమిట్ల, జనవరి 30)
తక్షణమే పరిష్కరించదగిన సమస్యలను కూడా పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సహించబోనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. గురువారం ఆమె తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆరా తీశారు. రెవిన్యూ సదస్సులో అర్జీ ఇచ్చిన ఒక వ్యక్తితో ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకంగా ఫోనులో మాట్లాడారు. " అధికారులు మీతో మాట్లాడారా ?... మీ సమస్యను అడిగి తెలుసుకున్నారా..? అని సదరు అర్జీ దారుని నుంచి కలెక్టర్ వివరణ తీసుకున్నారు. రెవిన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. భూముల మ్యుటేషన్ ప్రక్రియలో నిబంధనలు పాటించాలని కలెక్టర్ పునర్ఘాటించారు. ఈ ఒక్కరితోనే ముగించబోనని, రెవిన్యూ సదస్సులో అర్జీలు ఇచ్చిన ప్రజలతో ర్యాండం గా తాను ఫోనులో మాట్లాడతానని ఆమె స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా చేద్దాములే , చూద్దాంలే అంటూ క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేస్తున్న సమయంలో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, వీఆర్వోలు ఉన్నారు. దీనికి ముందుగా కొనకనమిట్ల తహసిల్దార్ కార్యాలయాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను, సిబ్బందిని ఆమె ఆదేశించారు.

4

# బాలికలకు స్వేచ్ఛ, సాధికారత అత్యంత ప్రాధాన్యం

నియమించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. బడి మానేసిన వారిని తిరిగి చేర్పించడం. వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమంలో భాగమన్నారు. వివిధ కారణాల వలన బాల్య వివాహాలు జరిగే బాలికలను ముందుగానే గుర్తించి, వారి అవసరాలను



తెలుసుకుని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు. ఆయా అంశాలతో కూడిన బంగారు బాల్యం కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. అర్హతను బట్టి ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ప్రతి మహిళా పోలీసు తన పరిధిలో ఉన్న బాలికల వివరాలతో ప్రత్యేక రిజిస్టరు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. సమాజంలో బాల్య వివాహాలు జరుగకుండా తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, డీసీపీవో దినేష్ కుమార్, డిఎస్పీ యు నాగరాజు, డీఎల్‌డీవో శ్రీనివాస్ రెడ్డి, సార్డ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి సునీల్, తహసీల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# కంటైనర్‌లో తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న బాధితులు

సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యంలో జరుగుమల్లి ఎస్ఐ, సిబ్బంది రంగంలో దిగి అక్రమంగా రవాణా అవుతున్న మూడు కార్లను సింగరాయకొండ సిఐ కార్యాలయానికి తరలించారు. సంఘటన స్థలంలో కంటైనర్‌ని పోలీస్‌లు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# మహా శివరాత్రి ఏర్పాట్ల పై సమీక్షించిన సబ్ కలెక్టర్, వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 30)**

పట్టణంలో త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అమ్మవారిని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఫిబ్రవరి 26 నుండి జరిగే మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఏర్పాట్ల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 30)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం చరిత్ర విభాగము ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గారి 77వ వర్ధంతి కార్యక్రమము నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్. సుధారాణి గారు మాట్లాడుతూ శాంతి, అహింస, సత్యాగ్రహము, మానవతావాదాలను ఆచరించి గాంధీజీ గారు భారతీయులకు స్వాతంత్రం సంపాదించినారని తెలిపారు. చరిత్ర విభాగాధిపతి శ్రీ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా అని మొదట సంబోధించినది రవీంద్రనాథ్ ఠాగూర్ గారని, ఎన్నో ఉద్యమాలు శాంతియుతంగా నిర్వహించి భారత ప్రజలకు స్వాతంత్రం సంపాదించెనని, విద్యార్థిని, విద్యార్థులు శాంతి, అహింసా సూక్తులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులు అరెస్ట్ 340 గ్రాముల గంజాయి స్వాధీనం

ఎస్‌డీపీవో పర్యవేక్షణలో కనిగిరి పట్టణంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల పై చర్యలో భాగంగా కనిగిరి సీఐకి వచ్చిన సమాచారం మేరకు కనిగిరి టౌన్ నందు అక్రమంగా గంజాయి అమ్ముతున్నారని కనిగిరి సీఐ, పీసీపల్లి ఎస్ఐ వారి సిబ్బందితో కనిగిరి టౌన్‌లోని మంచినీటి దొరువు దగ్గర గల బ్రహ్మం గారి గుడి దగ్గరలో నాగులూరి అంకబాబు, నాగులూరి వెంకటేశ్వర్లు అక్రమంగా గంజాయిని పొదిలి నివాసులు అయిన రమేష్, సాయి అను వారి వద్ద కొనుక్కొని వాటిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి, కనిగిరి టౌన్ నందు ఒక్కొక్క ప్యాకెట్ రూ.150కి అమ్ముకుంటున్నట్లు, అదే విధంగా గురువారం కూడా పొదిలి నందు రమేష్, సాయి అను వారి వద్ద సుమారు 350 గ్రాముల పరిమాణం ఉన్న గంజాయి కొనుగోలు చేసి, వాటిని ప్లసిక్ కవర్లలో వేసుకొని, దొరువు దగ్గర గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసుకుంటుండగా పోలీస్‌లు గురువారం మధ్యాహ్నం కనిగిరి టౌన్‌లోని మంచినీటి దొరువు దగ్గరలోని బ్రహ్మంగారి గుడి సమీపంలో అదుపులోనికి తీసుకున్నారు. వారి దగ్గర సుమారు 340 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

మిగిలిన ఇద్దరు ముద్దాయిలు రమేష్, సాయి అను వారు పరారిలో ఉన్నారు. త్వరలో వారిని పట్టుకొని విచారించి అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపుతామన్నారు. ఈ కేసులో ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో అక్రమంగా గంజాయిని తీసుకొని వచ్చి, కనిగిరి ప్రాంతంలో అమ్మడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కనిగిరి ఎస్డీపీవో కనిగిరి సబ్-డివిషన్‌లో ఎవరైనా గంజాయి అమ్మేవారు, సప్లయి చేసేవారు, వినియోగించే వారిపై చట్టపరంగా కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరుగుచున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహనా కలిగి ఉండాలని, ఎవరైనా తెలియని వ్యక్తుల ద్వారా వచ్చే ఫోన్ కాల్స్, డిజిటల్ అరెస్టులు, మెసేజస్ మరియు వాట్సప్ లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరు కు వివరాలు తెలియజేయాలన్నారు. అదేవిధంగ రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహనా కలిగివుండాలని, ఆటో లలో పరిమితికిమించిప్రయాణికులు ఎక్కించుకోరాదని, కట్టెల లోడ్లు, పొగాకు లోడ్‌లతో వెళ్ళే ట్రాక్టర్ డ్రైవర్లు ఎట్టి పరిస్థితులలో సైడ్ డోర్లు ఓపెన్ చెయ్యడం కాని, కూలీలని ఎక్కించడం కాని చేయరాదని, మోటారు సైకిల్ నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్‌లు ధరించవలెనని, మొబైల్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి కనిగిరి సీఐ ఖాజా వలి, పీసీపల్లి ఎస్ఐ జి కోటయ్య, హనుమంతునిపాడు ఎస్ఐ మాధవరావు, సిబ్బందిని కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ప్రత్యేకంగా అభినందించారు.

# వైసీపీ పాలనలో అవినీతికి పాల్పడిన వారికి శిక్ష

ఇలాంటి అక్రమాల్లో చిత్తూరు అగ్రస్థానంలో ఉండగా, ప్రకాశం జిల్లా నాలుగో స్థానంలో ఉందన్నారు. వీటన్నింటిపై ముఖ్యమంత్రి విచారణకు కమిటి వేశారని, ఒక్కొకటిగా వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. వైకాపా ప్రభుత్వ హయంలో అవినీతి బాగా జరిగిందని, కొంచెం లేట్ అయిన వారంతా శిక్షింపబడతారని మంత్రి తెలిపారు. రాజకీయ కక్షతో మేము ఎవరిని టార్గెట్ చేయలేదని, అధికారంలోకి వచ్చి ఏడు నెలలైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. రాజకీయ కోణంలో చేయాలనుకుంటే నేను ఒంగోలులో చేయాలి, రాష్ట్రంలో చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాలోని వైసిపికి చెందిన మాజీ మంత్రి ఎవరూ తనకు టచ్‌లో లేరని స్వామి చెప్పారు. మీడియాలో మాత్రం కథనాలు వస్తున్నాయంటూ నిప్పు లేనిదే పొగ రాదంటూ మంత్రి స్వామి వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

# సమస్యల పై కాలయాపన చేస్తే సహించం





# దివ్యాంగులకు అండగా ఉంటా





పరిశీలించారు. అత్యవసరమైన ఐదుగురికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఈ శిబరంలోనే వీల్ ఛైర్లు పంపిణీ చేశారు. అర్హులైన దివ్యాంగులు అందరికీ పరికరాలు త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని ఏడి జి అర్చన తెలిపారు. ఈ శిబిరంలో అలింకో ప్రతినిధులతో పాటు వికలాంగుల నాయకులు ధూళిపాళ్ళ మల్లిఖార్జునరావు, సోమిశెట్టి శ్రీనివాసులు, మైనర్‌బాబు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన దివ్యాంగులు, వారి సహాయకులకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర భోజన వసతి ఏర్పాటు చేశారు.

# జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 30)**

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కలిశారు. గురువారం నెల్లూరులో మంత్రి ఆనంను కలిసి ఎమ్మెల్యే ఉగ్ర కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఉపాధి హామీ పథకం నిధులు అధికంగా కనిగిరికి కేటాయించి కనిగిరి అభివృద్ధికి సహకరించాలన్నారు. గత ఐదేళ్లలో కనిగిరిలో అభివృద్ధే లేదని, వలసల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణం ప్రారంభమయ్యేందుకు నిధుల కేటాయింపుకు సహకరించాలని మంత్రి ఆనంను ఎమ్మెల్యే ఉగ్ర కోరారు. కనిగిరి ప్రాంతంలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో కనిగిరికి రావాలని కోరారు.


# గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 30)**

సత్యం, అహింస ఆయుధాలుగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగండలాడించిన స్వాతంత్ర సమరయోధులు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భారతదేశానికి వారు చేసిన సేవలను,త్యాగకలను స్మరిస్తూ జనసేన పార్టీ తరపున వినమ్ర నివాళులర్పిస్తున్నాం. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లూరు సిటీ ట్రంకు రోడ్డు దగ్గర గాంధీ బొమ్మ విగ్రహానికి జనసేన నాయకులు మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీని స్వరాజ్యాన్ని విడదీసి చూడలేము అని నానుడి.... ఇటువంటి మనిషి ఒకరు నేలపై సంచరించే..? అని ఐన్‌స్టీన్ తన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారంటే బాపూజీ ఎంత సహనంతో స్వరాజ్యం సాధించారో మనం ఆలోచించాలి. కులమతాల విద్వేషాలు లేని దేశాన్ని కాంక్షించి గ్రామ స్వరాజ్యం తోనే దేశ అభివృద్ధి సాధించగలమని అప్పటి దేశ పేదరిక పరిస్థితులను గుర్తు చేసే విధంగా చేత కర్ర బూని నేత బట్ట కట్టి, రాట్నం ఒడికి మురికివాడలను శుభ్రం చేశారు. వారి స్ఫూర్తిని భావితరాలకు అందజేసే విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యం సాధించాలని ఒకేసారి 32వేల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, గ్రామాలకు అవసరం అయినా నిధులను సమకూర్చే చొరవ తీసుకున్నారు. ఏటికొప్పాక, వంటి బొమ్మలను స్థానిక దేశీయ చేతివృత్తులను ప్రోత్సహించే విధంగా ఆయన చేపడుతున్న స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని తెలుపుతూ గాంధీజీ నడిచిన నేల, స్వాతంత్ర్య సమర యోధులు స్పృసించిన నేల, స్వరాజ్య స్ఫూర్తిని రగిలించిన ప్రదేశం పుట్టిన ప్రదేశం పల్లిపాడు. కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతి నేడు గాంధీ గారి ఆశ్రమం సందర్శించడం ప్రశంసనీయమన్నారు. అక్కడ రిహాబిటేషన్ సెంటర్ ని గాంధీ గారి స్మృతులు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన గుర్తులను పిల్లలందరికి కూడా చూపించాల్సిన ఆవశ్యకత ఉందని కోరుకుంటున్నాము అని తెలిపారు.









# దళితుల భూమి ఆక్రమించిన ఎడ్ల మల్లయ్య ముఠాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

## ఆరు నెలల తర్వాత కేసు కట్టించిన దళితనేత నీలం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

చింతలపాలెం దళితుల భూమిని ఆక్రమించి పంటను నష్టం చేసిన ఎడ్ల మల్లయ్య ముఠా పై దళిత నేత నీలం కృషితో గురువారం ఎట్టకేలకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయింది. క్రైమ్ నెంబర్ 3/25 తాళ్లూరు పోలీస్ స్టేషన్ తాళ్లూరు మండలం చింతలపాలెం గ్రామంలో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా 10 ఎకరాలు ఎస్సీ, ఎస్టీ భూమి లేని కూలీలు సాగు చేసుకుంటున్నారు. ఆ పక్కనే ఉన్న 50 ఎకరాలలో సొంత భూములు ఉండి కూడా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు 50 ఎకరాలు అగ్రకులాలు ఆక్రమించుకున్నారు. మరలా అదే భూస్వాములు ఈ 10 ఎకరాల ఎస్సీ ఎస్టీలు సాగు చేసుకుంటున్నా భూమిపై కన్నేసి కబ్జా చేశారు. అప్పట్లో అదే గ్రామానికి చెందిన లేళ్ల బ్రహ్మయ్య ముఠా ఇట్టా రుతుమ తదితర మహిళలపై దాడి చేశారు. భూ ఆక్రమణకు ప్రయత్నించారు. ఈ ఘటన అప్పట్లో 155/21 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదయింది అప్పటి డి.ఎస్.పి కేసును విచారించి వాస్తవమని నిర్ధారించి ఎస్సీ ఎస్టీ కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఈ క్రమంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత మరల దళితుల భూములపై ఈసారి వైసిపి నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠా కన్నేసి కబ్జాకి తెరదీశారు. గత సంవత్సరం జూలై 14 వ తేదీన దళితులు సాగు చేసుకుంటున్న సజ్జ పంటను ట్రాక్టర్ తో దున్నించి మూడు లక్షల ఆస్తి నష్టం కలిగించాడు. దళిత మహిళలను కూలీలను కులం పేరుతో దూషించి ట్రాక్టర్ తో తొక్కిస్తానని ఎడ్ల మల్లయ్య ముఠా బెదిరించింది. అప్పుడు ఎస్ఐకి ఫిర్యాదు చేసిన తాళ్లూరు ఎస్సై కేసు నమోదు చేయలేదు . అనంతరం జిల్లా కలెక్టర్ కి బాధితులు అర్జీ పెట్టుకున్నారు. కానీ తాళ్లూరు ఎమ్మార్వో స్పందించలేదు. జిల్లా ఎస్పీకి కేసు నమోదు చేయాలని గ్రీవెన్స్ సెల్ లో బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. దర్శి డిఎస్పికి ఎస్పీ పంపించిన ఫిర్యాదును కూడా తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ అగ్రకుల భూకబ్జాముటకు కొమ్ము కాశి కేసు కట్టలేదు. ఈ క్రమంలో బాధ్యత దళిత సాగుదారులు దళిత నేత నీలం నాగేంద్రరావుని ఆశ్రయించారు. మరలా కలెక్టర్ ఎస్పీలు జాతీయ ఎస్సీ కమిషన్కు నీలం నాగేంద్ర ఎస్సీ ఎస్టీ కేసు కట్టకపోవడంపై ఫిర్యాదు చేశాడు. ఎట్టకేలకు ఆరు నెలల తర్వాత గురువారం దర్శి సిఐ వై రామారావు దళితులు సాగు చేసుకుంటున్నా భూమిని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య సమక్షంలో పరిశీలించారు. బాధితులందరినీ విచారించారు దళిత నేత నీలం నాగేంద్రరావు ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు పై సుప్రీంకోర్టు ఆదేశాల కాపీని దర్శి సీఐ రామారావుకు చూపించారు. ఎస్సీ ఎస్టీ ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే ప్రభుత్వ అధికారులపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్3(2)7 ప్రకారం కేసు నమోదు చేయవచ్చని తెలిపారు. అంతట దర్శి సీఐ రామారావు ఆదేశాలతో తాళ్లూరు ఎస్సై మల్లికార్జున రావు దళితుల భూమి ఆక్రమించిన ఎడ్ల మల్లయ్య ముఠాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. ఎడ్ల మల్లయ్య ముఠాను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశాడు.

# వైసీపీ కార్యాలయంలో గాంధీజికి నివాళులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 30)

పామూరు వైసీపీ కార్యాలయంలో మహాత్మాగాంధీకి వైసీపీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా,జొన్నలగడ్డ గోవిందయ్య, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీరాం శ్రీనివాసులు,గడ్డం వెంకటనారాయణ రెడ్డి,ఇర్రి వినోద్ రెడ్డి,శ్యామల మాల్యాద్రి రెడ్డి,మునగాల రమణారెడ్డి,కోట వెంకట కృష్ణారెడ్డి,మేళంగి రత్తయ్య, వేముల మధు,షైక్ కాలేషా,మితికల బాలకృష్ణ, షైక్ రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 30)

సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను గురువారం పిసి పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి నెల్లూరు లో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. ఈ మహాసభలో సందర్భంగా ఫిబ్రవరి మూడో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు నెల్లూరులో పెద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. కావున మండల వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చేందుకు సిపిఎం పార్టీగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటగాని స్టీఫెన్ ,కొడవటికంటే కొండయ్య,నడికట్టు తిరుపతిరెడ్డి, బడుగు కోటేశ్వరరావు, నీలం ప్రభుదాస్, చొప్పరపు మాలకొండయ్య, సత్తెనపల్లి నరసింహం,పోకూరి రమణయ్య, నారపరెడ్డి కృష్ణారెడ్డి , పరిమి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 30)

బాపూజి వర్ధంతిని పురస్కరించుకొని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లతో కలిసి మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరు రాంజీ నగర్ నగర నియోజకవర్గ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా అందరితో కలిసి మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు దేశానికి ఆ మహానీయుడు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా, గాంధీజీ ఆశయ సాధన కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని వారు తెలిపారు.

# మోడల్ విలేజ్ గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలు పరిశీలన



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జనవరి 30)

మండలంలో మోడల్ విలేజ్ గ్రామాలైన జంగాలపల్లి తలార్లపల్లి గ్రామాలలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను గురువారం ఈవోపీఆర్డి షేక్ రబ్బాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద తయారీ కేంద్రాల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం పెంపొందించేందుకు కంప చెట్లను తొలగించి మంచినీడనిచ్చే చెట్లను నాటాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఎక్కడైనా క్లాప్ మిత్రాలు ఖాళీలు ఉన్నచోట క్లాప్ మిత్రాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ఇంటి నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ, లే అవుట్‌ల అనుమతులు

## - ఇక సులభతరంమున్సిపల్ కమీషనర్ జోసెఫ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 30)



కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని భవన , లేఅవుట్ల అనుమతులు ఇక సులభతరం కానున్నాయని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసెఫ్ పేర్కొన్నారు. గురువారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం సంబంధించి జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 5 గురించి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గతంలో 300 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణము లోపున గల భవనములకు మాత్రమే అనుమతులు ఇస్తున్నారున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆపైన విస్తీర్ణము గల భవనములకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు ఇవ్వనున్నారు కాగా ప్రస్తుతం జి.ఓ.ఏం.ఏస్.నెం 5 ప్రకారము 300 చదరపు అడుగుల స్థల విస్తీర్ణము పైన గల భవనములకు మున్సిపాలిటీ వారే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నూతన గృహయజమానులు తప్పనిసరిగా ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. అప్రూవల్ లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ ఇదివరకు అప్రూవ్డ్ లే అవుట్ కోసం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతి అవసరం అయి ఉండేది కాగా ప్రస్తుతం మారిన జి.ఓ ప్రకారము మున్సిపల్ పరిధి లోని ఇవ్వనున్నట్లు తెలిపారు. గతంలో ప్రతి రోడ్డు 40 అడుగుల ఉండాలి అనే నిబంధన ప్రస్తుతము 30 అడుగుల గా మినహాయింపు కలదని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ తమ్మనేని సుజాత, నాయకులు పులి శ్రీను, అరుణోదర్, సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



# ఊపిరి ఉన్నంత వరకు వైయస్ జగన్ నాయకత్వంలోనే కొనసాగుతా

## మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 30)

ఊపిరి ఉన్నంత వరకు వైయస్ జగన్ నాయకత్వంలోనే కొనసాగుతానని మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, గత రెండు రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్న తప్పుడు సమాచారం పై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కథనాలు సృష్టించడం తగదని



విమర్శించారు. ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేయడం అనాగరిక రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. అలాగే, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంపై తనకు అపారమైన నమ్మకం ఉందని, ఎలాంటి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. తన ఊపిరి ఉన్నంత వరకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతాననీ, తప్పుడు ప్రచారాన్ని నమ్మకండనీ స్పష్టం చేశారు. మీడియా వర్గాలను నిజాలను మాత్రమే ప్రసారం చేయాలని, ప్రజలను దారితప్పించే వార్తలను ప్రచురించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించటమే ధ్యేయం

## - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు - రూ.19.40 కోట్లతో 9.6 ఎంఎల్‌డీ మురుగు నీటి శుద్ధి కర్మాగార శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 30)

కందుకూరు పట్టణ ప్రజలకు పరిశుభ్రతకు మరియు పట్టణంలో నీటి కాలుష్యం నివారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణము అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పురపాలక సంఘం పరిధిలో 19.40 కోట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో మురుగు నీటిని శుద్ధి చేసే 9.6 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నూతనంగా నిర్మిస్తున్న శుద్ధి కర్మాగార కేంద్రానికి గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం దీటైన చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే మురుగునీటి శుద్ధి కేంద్రం కర్మాగారాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి శుద్ధి చేయడం అత్యంత అవసరమని కందుకూరు మున్సిపాలిటీ రానున్న కాలంలో ఒక క్లీన్ మున్సిపాలిటీగా మార్చేలా అన్ని చర్యలు తీసుకుంటామని మురుగు నీటిపారుదల సమస్యను తగ్గించేందుకు ఈ శుద్ధి కర్మాగారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. మురుగునీటి శుద్ధి కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా అక్కడున్న అధికారులు ఈ శుద్ధి కర్మాగారంలో మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియను అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డిఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్డేవల్లి వెంకట్రావు, దివి మాధవరావు, నల్లూరి వీరరాఘవులు, ఇతర పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# తాగునీటి సమస్య రాకుండా పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 30)**
ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా నిరంతరం క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ముఖ్యంగా రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె ఆదేశించారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్‌తో కలిసి డివిజన్ పరిధిలోని పరిస్థితులపై ఆమె ఆరా తీశారు. సి.పి.డబ్ల్యు.ఎస్, ఎంపిడబ్ల్యూఎస్, డి.పి, చేతిపంపుల మరమ్మతులను ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభించి 45 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులు లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా పైనా కలెక్టర్ చర్చించారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాలో ఎలాంటి అవకతవకలు లేకుండా దృష్టి సారించాలని అధికారులకు దిశనిర్దేశం చేశారు. వీటికి సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లించేలా సమగ్రంగా యాప్ లో ఆ వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయకుండా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన యాప్ ను కలెక్టర్ ఈ సందర్భంగా ఓపెన్ చేసి ప్రత్యేకంగా పరిశీలించారు. తాగునీటికి ఇబ్బంది కలగకుండా క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించడానికి ఎంపీడీవోలు, తహసీల్దారులు , ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ.లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత ఏడాది తాగునీటికి ఇబ్బందులు ఎదురైన ప్రాంతాలలో పరిస్థితిని మరోసారి పరిశీలించాలని ఆమె దిశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, ఎర్రగొండపాలెం, తర్లుపాడు, దోర్నాల, కేకేమిట్ల, గిద్దలూరు, దొనకొండ, పొదిలి మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. తాగునీటి సమస్య ఉంటే ప్రజలు తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావటానికి వీలుగా డివిజన్ స్థాయిలో ఒక కాల్ సెంటరును కూడా ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఇన్చార్జి ఎస్.ఈ. డీ.బాల శంకర్, డి.ఎల్.డీ.వో. శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ.లు, ఈ. ఓ .పి .ఆర్.డిలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)**
జిల్లాలో 2,84,637 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.123 కోట్ల 31 లక్షల 58 వేల రూపాయలు విడుదల చేయబడినట్లు డి.ఆర్.డి.ఏ వెలుగు ఒంగోలు ప్రాజెక్టు డైరెక్టర్ టి రవి కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద గ్రామ ,వార్డు సచివాలయ సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమము తేది 01.02.2025 న ఉదయం 05.00 గంటలకు గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ నగదు వారి ఇంటి వద్దనే 300మీటర్లు పరిధిలో మాత్రమే పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమము 01.02.2025 ఉదయం 05.00 గంటలకు మొదలై సాయంత్రం లోపు 99% పెన్షన్ పంపిణీ పూర్తి చేయవలెను. కావున పెన్షన్ లబ్ధిదారులందరికీ ముందుగా సమాచారం ఇచ్చి అందరూ, 01.02.2025 న అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకొనవలసినదిగా తెలిపారు. జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా వారు జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృధి అధికారులకు, మున్సిపల్ కమీషనర్లకు, నియోజక వర్గ, మండలస్పెషల్ ఆఫీసర్లు పెన్షన్ పంపిణీ లో పాల్గొనుచున్న సచివాలయ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది అందరు పెన్షన్ పంపిణీ చేయుటను ఉదయము 5 గంటలకు ప్రారంభించి మొదటి గంటలోపల లాగిన్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పెన్షన్ నగదు లబ్ధిదారుని ఇంటివద్ద మాత్రమే పంపిణీ చేయవలయును జిపియర్ఎస్ కోఆర్డినేటర్స్ ద్వారా గుర్తించబడుతుందన్నారు. పంపిణిదారులు పంపిణీ సమయంలో పెన్షన్ లబ్ధిదారునితో మర్యాద పూర్వకముగా, వినయముగా మాట్లాడవలసినదిగా, ఏవిధమైన అవినీతికి పాల్పడకూడదని ఎవరైనా పై అంశాలలో ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారుల నుండి ప్రతికూల సమాధానం వచ్చిన యెడల బాధ్యులపై క్రమశిక్షణ చర్య తీసుకోబడునని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన బొజ్జల బృందమ్మ





**(షణ్ముఖ వెలుగు, సూళ్ళూరుపేట ఇన్‌ఛార్జి, జనవరి 30)**
శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనల మేరకు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ బాబు అగ్రహారం హై స్కూల్ నందు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనం ,విద్యార్థిని,విద్యార్థుల మరుగుదొడ్లను పరిశీలించి వారితో మమేకమై భోజన వసతి సౌకర్యం అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొంతమంది విద్యార్థులను పలకరిస్తూ మధ్యాహ్న భోజన సౌకర్యం ఎలా ఉంది అని, విద్యార్థుల యొక్క మరుగుదొడ్లలో నీళ్ల లీకేజీని స్వయంగా పరిశీలించి భోజనం యొక్క నాణ్యతను, మరుగుదొడ్లలో నీళ్ల లీకేజీని ఎంఈఓతో చర్చించి తక్షణమే నాణ్యమైన భోజనాన్ని ,నీళ్ళ లీకేజీని మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు,ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)**
జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారుల సమీక్షా సమావేశం ఇండియన్ మెడికల్ హాల్ నందు గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమశాఖ జాయింట్ డైరక్టర్ డాక్టర్ టి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రముల పై వైద్యాధికారులతో సమీక్షా నిర్వహించి ప్రభుత్వం కేటాయించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రముల లక్ష్యాలను సకాలంలో సాధించాలని ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు సమీక్షస్తూ వైద్యాధికారులు, సిబ్బంది వారికీ కేటాయించిన హెడ్ కోటర్స్ నందు విధిగా నివాసము ఉండవలెనని ఆదేశించారు. ఆరోగ్య కార్యక్రమములకు సంబంధించిన అన్ని వివరములను సంబంధిత యాప్ లందు ప్రతీ రోజు అప్ లోడ్ చేయవలసినదిగా ఆదేశించారు. ఇప్పటివరకు పెండింగ్ ఉన్న కార్యక్రమముల వివరములను సిబ్బందితో సమీక్షించి ఆచరణ ప్రణాళిక తయారు చేసి వెంటనే పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. అందరు ప్రోగ్రాం అధికారులు ప్రతి నెల ప్రతి పట్టణ, ప్రాథమిక ఆరోగ్యము సందర్శించి కార్యక్రములను సమీక్షించి తగు సూచనలు అందించవలసినదిగా ఆదేశించినారు. ప్రతి పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి ,సిబ్బంది విధిగా టూర్ డైరీలను తయారు చేయవలెనన్నారు. సమీక్షాసమావేశమునకు హాజరు అగునపుడు విధిగా టూర్ డైరీ మరియు రిపోర్టులతో హాజరు కావలసినదిగా ఆదేశించినారు. జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖధికారి పరిధిలో పనిచేయు సిబ్బంది అందరు ముఖ్య ఛాయా చిత్రము తప్పనిసరిగా మూడు పూటలా నిర్దేశించిన కాలము ప్రకారం నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో నిర్వహించిన డెలివరీలు, ట్యూబెక్టమీల వివరములను యన్.టి.ఆర్. ఆరోగ్యసేవ ట్రస్ట్ , తల్లి సురక్ష కార్యక్రము ద్వారా వివరములను యాప్ నందు అప్ఫలోడ్ చేసి లబ్ది దారులకు అందించవలసిన నగదును సకాలంలో అందునట్లుగా వైద్యధికారులు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలము నుండి వచ్చు సమాచారమునకు వైద్యాధికారులు సకాలములో స్పందించి సకాలములలో వివరములు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలము పంపవలసినదిగా అట్లు పంపని అధికారులపై తగుచర్యలు తీసుకోబడునని తెలిపారు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్యమునకు పంపిన పరికరములు సక్రమముగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్యము నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశము నిర్వహించి



నిధులను సక్రమముగా వినియోగించుకొని సంబంధిత ఎస్.ఓ.ఇ . లను వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు తెలపాలన్నారు. అట్లు నిధులు సక్రమముగా వినియోగించని వారిపై తగిన చర్యలు తీసుకోబడుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది అందరు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా సమిష్టిగా పనిచేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశములో డాక్టర్ డి సురేష్ కుమార్, డియల్‌టిఓ, డాక్టర్ పి పద్మజ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ భగీరధి, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ హేమంత్, విక్టర్ బాబు, శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి, ప్రోగ్రాం అధికారులు కార్యక్రములో పాల్గొన్నారు.

# గిరిజనులకు ఐటిడిఎ ఆధ్వర్యంలో స్టీల్ డ్రమ్ములు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 30)**
యర్రగొండపాలెం మండలంలోని రెక్కాడితే డొక్కాడన ఆర్థిక ఇబ్బందులకు గురై పోతున్న గిరిజనులు దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో మరీ పేదరికంతో అవస్తలు పడుతూ పక్కా గృహాలు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్న 20 మంది చెంచు గిరిజనులకు ఐటిడిఏ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని చెంచు ఉపాధి హామీ కార్యాలయంలో 50 కేజీల బియ్యం పట్టే స్టీల్ డ్రమ్ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ చెవుల అంజయ్య మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో పూడి గుడిసెల్లో నివసిస్తున్న చెంచు గిరిజనులు బియ్యం భద్రపరుచుకునే సదుపాయం లేక వర్షానికి తడిసి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారి ఇబ్బందులను గమనించి పక్కా గృహాలు లేని 80 చెంచు కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. వారందరికి 50 కేజీల బియ్యాన్ని భద్రపరుచుకునేందుకు స్టీల్ డ్రమ్ములను ఐటిడిఏ



ద్వారా మంజూరు చేయించినట్లు తెలిపారు. తొలి విడతగా వెంకటాద్రిపాలెం, పునరావాస కాలనీ, దద్దనాల, గాంధీ నగర్, అంకమ్మగూడెం, హనుమంతునిగూడెం చెంచు గూడేల్లో పూరి గుడిసెల్లో నివసిస్తున్న 20 చెంచు గిరిజన కుటుంబాలకు స్టీల్ డ్రమ్ములు పంపిణి చేసినట్లు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో నివసించే చెంచు గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఏ, గిరిజన కార్పొరేషన్లు ఆధ్వర్యంలో విశేషంగా కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు. పాలుట్ల విటిడిఏ ప్రెసిడెంట్ నిమ్మల ఈదన్న, చెంచు ఉ పాధి సిబ్బంది కుడుముల అంజయ్య, ఉడతల వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ జీవుల యందు ప్రేమ చాటిన మహాత్మా గాంధీ

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 30)**
భారత స్వాతంత్రోద్యమ యోధుడు, జీవితాంతం సత్యం, అహింస, ప్రేమ సర్వ జీవుల యందు ప్రేమ చాటిన మహాత్ముడు మన జాతిపిత మహాత్మా గాంధీ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికీ స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు.ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకోని దేశానికీ స్వాతంత్ర్యం సాధించటంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దామన్నారు. గాంధీజీ చూపినమార్గం నేటి యువతకు ఆదర్శనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్ ,మేనేజర్ ప్రసాద్, మెప్మా అధికారి కే రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, జూనియర్ అసిస్టెంట్ కొండయ్య, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మున్సిపాలిటీ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందుబాటులో ఐటీఎం యూనివర్సిటీ సేవలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)**
మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో సుమారు 350 ఎకరాలలో నిర్మితమై ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చెరవేసిన ఐటిఎం యూనివర్సిటీ తమ సేవలను ఇప్పుడు తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఒంగోలు పట్టణంలోని రంగరాయుడు చెరువు వద్ద సౌత్ ఇండియా ఆథరైజ్డ్ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ రవిశర్మ ,అడ్మిషన్ కోఆర్డినేటర్ ఆశిష్ గార్గ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం రవి శర్మ మాట్లాడుతూ 24 దేశాల్లో 131 కోర్సులలో 12వేల మంది విద్యార్థులను కలిగి ఉందని అన్నారు. 1997 లో కళాశాలగా ప్రారంభమై నేడు విశ్వ విద్యాలయంగా రూపుదిద్దుకుంది అని తెలిపారు. ఇతర దేశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు ఐటీఎం యూనివర్సిటీ నందు విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు. ఒంగోలు బ్రాంచ్ ఆఫీసర్ సుమంత్ మాట్లాడుతూ దక్షణ భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నామని తెలియజేశారు. ఇంటర్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఐటీఎం యూనివర్సిటీని ఎంచుకొని మంచి భవిష్యత్తును పొందవచ్చునని అన్నారు. అత్యధిక మంది విద్యార్థులకు జాతీయ కంపెనీలు నందు ఉద్యోగ అవకాశాలు పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, డాక్టర్ వెంకట శివప్రసాద్, దొంతు కిషోర్ నాయుడు, సాయి కిరణ్, సాయి తేజ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో ఆరోగ్య పెన్షన్లు తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 30)**
మండల పరిధిలో ఉన్న ఆరోగ్య పెన్షన్లు జిల్లా వైద్యాధికారులు గురువారం పరిశీలించారు. రావులకొల్లు, పై రెడ్డిపాలెం, పొన్నలూరు, ఉప్పలదిన్నె, ముప్పాళ్ళ గ్రామాలలో లబ్ధిదారుల వివరాలు స్వీకరించి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. మండల వ్యాప్తంగా 15 వేల రూపాయలు పెన్షన్ పొందేవారు 38 మంది లబ్ధిదారులు ఉండగా వారిలో ఒకరు మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పై క్రిమినల్ కేసులు బనాయించాలి


## నారాయణను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

అనంతపురం నారాయణ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థి ఫీజుల ఒత్తిడిని భరించలేక భవనం పై నుండి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై ప్రభుత్వం యొక్క మౌనాన్ని ఖండిస్తూ ఒంగోలులోని నారాయణ విద్యాసంస్థ ఎదుట ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరస్వామి అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ వినోద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులకి గురిచేస్తున్నారని అన్నారు. అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురయ్యి అక్కడికక్కడే మూడవ అంతస్తు నుండి దూకి మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కార్పొరేటు విద్యాసంస్థలను విచ్చలవిడి దోపిడీని అదుపు చేయడంలో విఫలం అయిందని అన్నారు. విద్యాశాఖ మంత్రి ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్నారని వాపో యారు. ఎన్నికలు ముందు పవన్ కళ్యాణ్ కార్పొరేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని మాట్లాడిన విషయాన్నీ గుర్తుచేశారు. అలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన మాటలు గుర్తెరగాలని కోరారు. విద్యా హక్కు చట్టాన్ని పాటించకుండా, నిబంధనలను గాలికి వదిలేసి, విద్యా ప్రమాణాలు ఏమాత్రం పాటించని కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థల నిర్వాహకుడైన నారాయణను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్షులు యల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పూర్తిగా కార్పొరేటు కళాశాలకు అమ్ముడుబోయిందని ఇప్పటి వరకూ ఈ సంఘటనలపై ఎందుకు ఇంటర్ బోర్డు కమీషనర్ మౌనం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే విద్యా శాఖ, ప్రభుత్వం జోక్యం చేసుకుని ఘటనకు కారకులైన నారాయణ కళాశాలను సీజ్ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు బానాయించాలని వారు డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థికి న్యాయం చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులపైన ఎటువంటి ఫీజుల విషయంలో ఎటువంటి ఒత్తిడి లేకుండ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్, ఆనంద్, నాయకులు విజయ్, పీడీఎస్యు జిల్లా కార్యదర్శి జె. వెంకటేష్, నగర నాయకులు సీహెచ్ విక్రమ్ పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలు విడుదల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

స్థానిక భాగ్యనగగర్‌లోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), ఒంగోలు లో డిసెంబర్ 2024లో నిర్వహించిన డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. బి. హరిబాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి కళ్యాణి విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 231 మంది విద్యార్థులు హాజరయ్యారు, వీరిలో 213 మంది విద్యార్థులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 92.20% గా నమోదైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. బి. హరిబాబు మాట్లాడుతూ, విద్యార్థుల కృషిని ప్రశంసించారు. అధిక ఉత్తీర్ణత శాతం కళాశాల అధ్యాపకుల నిబద్ధతను, విద్యార్థుల శ్రమను ప్రతిబింబిస్తుందన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మరింత పరిశీలనతో కొనసాగించి, మెరుగైన భవిష్యత్తును సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. కల్యాణి గారు మాట్లాడుతూ, పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన పరీక్షల నియంత్రణ అధికారి డా. ఎన్. మంజులా భారతి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి వై సుష్మ కృషిని అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి కుసుమ కుమారి, అధ్యాపక బృంద సభ్యులు పి యామిని అమ్మాజీ, డాక్టర్ కె కేజియా, యు సరళ, బి శ్రావణి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నుపాడులో పశు ఆరోగ్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 30)

మండలంలోని చెన్నుపాడు గ్రామంలో గురువారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పశువులలో గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశువులలో సుడి నిర్ధారణ పరీక్షలు దూడలకు మరియు గొర్రెలకు నట్ట నివారణ మందులు తాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు పుల్లయ్య, శ్రీను, గ్రామ రైతులు వెన్నపూస రమణారెడ్డి, మాలకొండరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాపూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 30)

గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య హాజరై బాపూ చిత్ర పటానికి పూల మాల గావించి మాట్లాడుతూ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సత్యం, ధర్మం,న్యాయం, నిజాయితీ, నైతిక విలువలతో ప్రతి ఒక్కరు జీవించాలని, శాంతి,అహింస ద్వారానే స్వాతంత్రాన్ని సాధిం చుకున్నామని, ప్రేమ త్యాగాలతో సమస్యలను పరిష్కరించుకోవాలని, గాంధీజీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు రామిరెడ్డి,విశ్రాంత అధ్యాపకులు సుబ్బారెడ్డి, సయ్యద్ ఖాజా, పాఠకులు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్పొరేటర్లతో జిల్లా అధినేతలు సమావేశం

## ఫిబ్రవరి 3న జరగనున్న డిప్యూటీ మేయర్ ఎన్నికకు పార్టీ తరపున జాగ్రత్త పడాలి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 30)

వైసీపీ నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గ కార్పొరేటర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆనం విజయ కుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్‌లతో కలిసి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు రాంజీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర రూరల్ నియోజకవర్గ కార్పొరేటర్ల తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డితో కలిసి వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 3న జరగబోయే డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమంలో వ్యవహరించాల్సిన తీరుపై నేతలతో కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కార్పొరేటర్లతో చర్చించారు. వైసీపీ అధిష్టానం అభిప్రాయానికి అనుగుణంగా కార్పొరేటర్లు లందరూ నడుచుకోవాలని సూచించారు. అనంతరం ఆనం విజయకుమార్ రెడ్డి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై గెలిచిన వారికి తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇచ్చి ఎన్నిక బరిలో నిలపడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యలు మూలంగా తెలుగుదేశం పార్టీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇచ్చి డెప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహిస్తే మాత్రం దానిపై ఖచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.



# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, కొమలోలు, జనవరి 30)

కొమరోలు మండలం అల్లినగరం మునుగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో మండలంలోని రెడ్డిచర్ల గ్రామానికి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా అధ్యయన కమిటీ 56 బీసీ కులాల కార్పొరేషన్ సెల్ రాష్ట్ర కన్వీనర్, అల్లినగరం పూర్వ విద్యార్థి అయిన కేతిగుంట్ల సుబ్బరాయుడు తను చదువుకున్న పాఠశాల పై మమకారంతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారు తయారు చేసిన 10వ తరగతి స్టడీ మెటీరియల్ ను గురువారం 30 మంది 10వ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొమరోలు మండల బిజెపి అధ్యక్షులు వడ్డీ రామిరెడ్డి, బూత్ కమిటీ మెంబర్లు పాలుగుల్ల సాంబశివరెడ్డి, కత్తెరగళ్ళ లక్ష్మయ్య, బుక్కా ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 30)

యర్రగొండపాలెం మండలంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ను అతి తక్కువ సమయంలోనే బాధితుని యర్రగొండపాలెం ఎస్ఐ పి చౌడయ్య గురువారం రికవరీ చేశారు. పెద్ద దోర్నాల మండలంలోని బొమ్మలాపురం గ్రామానికి చెందిన గొట్టం వెంకట గురవయ్య గత ఏడాది నవంబర్ 12వ తేదీన యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో తన రెడ్మి 9 పవర్ సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడని తెలిపారు. సీఈఐఆర్.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న బాధితుల వివరాల మేరకు విచారణ చేపట్టి సెల్ ఫోన్ రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ చౌడయ్య మాట్లాడుతూ ఐమొబైల్ ఐఎంఈఐ నెంబర్లు బ్లాక్ అయిన తరువాత రిక్వెస్ట్ ను రిసీవ్ చేసుకుని మొబైల్‌ను ట్రాక్ చేసి పట్టుకుంటున్నట్టు తెలిపారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు రికవరీ చేస్తున్నట్లు తెలిపారు. ఫోన్ సెక్యూరిటీ లాక్ వినియోగించాలని, తెలిపారు. ఫోన్ సెక్యూరిటీ లాక్ వినియోగించాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్లో ఉంచకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ఫోన్లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని, అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు ఎస్ఐ చౌడయ్యకు కృతజ్ఞతలు తెలిపాడు.

# పౌర హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 30)

మండల కేంద్రమైన ఉలవపాడు వరిగచేను సంఘం ఎస్టి కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఎంపీడీవో ఎన్. విజయ, ఎమ్మార్వో వి లావణ్య ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖలకు సంబంధించినటు వంటి అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఈ గిరిజన ప్రజలు దూరం అవుతున్నారని, భారత రాజ్యాంగం నందు మీ కొరకు పొందుపరచబడిన రిజర్వేషన్లు, ప్రత్యేకంగా కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని ఆమె తెలిపారు. న్యాయం ధర్మం స్వేచ్ఛ అవకాశాలు అభ్యున్నతి అనేది కేవలం



కొంతమందికి కొన్ని వర్గాల వారికే వర్తించకుండా సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌర హక్కులు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించబడ్డాయని వాటిని కాపాడు వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హక్కులు ఎంత ముఖ్యమో పౌరులకు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమన్నారు. సమాజం మార్పులు ప్రజల భాగస్వామ్యం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయ, ఎమ్మార్వో వి లావణ్య, సర్పంచ్ ఎం నాగలక్ష్మి, ఏపీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ 1 కె నాగేశ్వరరావు, ఎంఈఓ 2 రమణయ్య, ఈవోపీఆర్డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వీరయ్య, వీఆర్వో పవన్ కుమార్, హాస్టల్ వార్డెన్స్, ఎస్టి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. ఈ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవిబాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ శాంతి అహింస మార్గాలే నేటి తరాలకు స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి


## ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 30)




స్మార్ట్ మీటర్స్ వల్ల ఉపాధి కోల్పోతున్న విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. స్థానిక దరిశి చెంచయ్య భవనం నందు గురువారం ఏటియుసి ఉపాధ్యక్షుడు గుజ్జుల బాల్రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ విద్యుత్ మీటర్ రీడర్స్ చేత వెట్టి చాకిరి చేయించుకుని ప్రభుత్వాలు వారిని విస్మరించాయని... గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎవరైతే విద్యుత్ మీటర్స్ రీడర్స్‌గా పని చేస్తున్నారో వారందరినీ రెగ్యులైజేషన్ చేసి ఖచ్చితమైన జీతభత్యాలు అందేలా చూస్తామని... అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించారని అలాగే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు విద్యుత్ మీటర్ రీడర్స్ ను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పిస్తానని నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్స్ పేరా ప్రజల వద్ద అధిక విద్యుత్ చార్జీలు వసూలు చేయడమే కాక విద్యుత్ మీటర్ రీడర్స్ యొక్క ఉపాధికి గండి కొట్టే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా విద్యుత్ మీటర్ రీడర్స్ చేత వెట్టి చాకిరి చేయించుకొని చాలీచాలని జీతాలు ఇచ్చి నేడు పూర్తిగా వారిని తొలగించే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆ ప్రయత్నాన్ని మానుకొని వెంటనే ప్రభుత్వాలు స్పందించి విద్యుత్ మీటర్ రీడర్స్ ను రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాలలోకి తీసుకుని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మీటర్ రీడర్స్ జిల్లా నాయకులు మాట్లాడుతూ మేము గత 25 సంవత్సరాలుగా విద్యుత్ డిపార్ట్మెంట్లో మీటర్ రీడింగులు తీస్తున్నామని ఉమ్మడి ప్రకాశం జిల్లా లో 300 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో 4,000 మంది విద్యుత్ మీటర్ రీడర్స్ ఉన్నారని, ఇప్పుడు స్పాట్ మీటర్లు బిగించడం వల్ల వీరంతా ఉపాధిని కోల్పోతున్నారని, మీటర్‌కి సిమ్ సిస్టం పెట్టడం వల్ల మేమంతా ఉపాధి కోల్పోయామని... విద్యుత్ మీటర్ రీడర్స్ యొక్క కుటుంబాలు ఉపాధి లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ ను డిపార్ట్మెంట్ లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. డివిజన్ అధ్యక్షుడిగా పి. పిచ్చయ్య, కార్యదర్శిగా అబ్దుల్, డివిజన్ కోశాధికారిగా జి.ఎలీషా, డివిజన్ ఉపాధ్యక్షుడు జి. ఐజాక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కుంచాల సిద్దయ్య జిల్లా ఉపాధ్యక్షుడు బి. నారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, రీడర్స్ మల్లికార్జున, సత్యం, ప్రసాదు, రవి, ఏడుకొండలు, పాల్గొన్నారు.

# జెసిఐ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

జెసిఐ ఒంగోలు వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారుగా 100 మంది విద్యార్థులు గాంధీ వేషధారనతో భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి ఎన్టీఆర్ కళాపరిషత్ కు చేరుకుంది. అనంతరం ఎన్టీఆర్ కళపరిషత్‌లో 100 మంది గాంధీ వేషధారణాలు ప్రత్యేకంగా నిలిచారు. గాంధీజి గొప్పతనాన్ని సభలో కొనియాడారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన జేసీఐ ఒంగోలు అధ్యక్షులు ఎం వి సుబ్బారావునూ ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసీఐ ఒంగోలు అధ్యక్షుడు ఎంవి సుబ్బారావు, జేసీ చైర్మన్ వెన్నపూస శ్రీరాములరెడ్డి, ప్రాజెక్ట్ చైర్మన్ పిడుగు జాలిరెడ్డి, జెసి నైనాల రామకృష్ణ అపెక్స్ శివకోటిరెడ్డి, మాంటిసోరి శబరి, నాద నాయర్, వరుణ్, సాత్విక్ రాజ్, రవికుమార్, బ్రహ్మయ్య, ఆలపాటి విష్ణువర్ధన్, ఇస్మాయిల్, సోమినేని సురేష్, తన్నీరు సురేష్, పవన్, జేసీ ఈవీలక్ష్మి, ఏపీటీసీఏ అధ్యక్షురాలు ఈపూరి శివప్రసాద్, సెక్రటరీ గణేష్, మాల్యాద్రి, జనసేవా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

## అబద్దాలాడటం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

## వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తాను నెరవేర్చలేనని బాహాటంగా చెప్పిన మొట్టమొదటి ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కడేనని వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేయని ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి మళ్లీ ప్రజల తీర్పుకోరాలని డిమాండ్ చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవిబాబుతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నాడని, ప్రతిసారి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి మాట తప్పడం ఆనవాయితీగా మారిందని అన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను కరోనాలో సైతం ఆఅమలు పరిచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రం అప్పులు కుప్పులుగా మారిపోతుందని అబద్దాలు చెప్పి తనను గెలిపిస్తే సంపద సృష్టిస్తానని, అలవి కాని హామీలు ఇచ్చి తీరా గెలిచాక ఈరోజు ప్రజలకు రక్తహస్తం చూపించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని పేర్కొన్నారు. దావోస్ వెళ్లి పెట్టుబడులు తీసుకురాకుండా రక్త హస్తాలతో వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ నే చూస్తున్నామని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశంలోనే సూపర్ సిక్స్ చూస్తే భయమేస్తుందని చెప్పడం రాష్ట్రం ప్రజలను మోసం చెయ్యడమేనని అన్నారు. దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ కూడా ఎన్నికలకు ముందు హామీలు నెరవేర్చే బాధ్యత నాదని చెప్పి ఈరోజు తప్పుకున్నారని అన్నారు. కాపులకు వైసీపీ ప్రభుత్వం ఎంతో చేసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీనిపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొంతమంది వైసీపీ కార్పొరేటర్లు బాలినేని ఆధ్వర్యంలో జనసేనలో చేరుతున్నట్లు వస్తున్నావార్తలపై మీస్పందనేంటి అని మీడియా అడిగిన ప్రశ్నకు వ్యక్తి గత స్వార్థంకోసం పార్టీలు మారితే వైస్సార్ సీపీ కి కలిగే నష్టం ఏదీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు కటారి శంకర్,బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, కార్పొరేటర్ ఇమ్రాన్,జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు,మీ రావాలి, బడుగు ఇందిర,భూమి రెడ్డి అరుణ, లీగల్ సెల్ అధ్యక్షులు నగరకంటి శ్రీనివాసరావు, వడ్లమూడి వాణి, ప్రసన్న, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 7న లక్ష డప్పులు, వేలగొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## ఎంఆర్‌పిఎస్ నగర అధ్యక్షుడు ప్రభుదాస్ మాదిగ పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)

మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని అంబేద్కర్ భవన్ నందు ఎంఆర్‌పిఎస్ ఒంగోలు నగర, నియోజకవర్గ కమిటీలు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో ఒంగోలు నియోజకవర్గ ఎంఆర్‌పీఎస్ ఇన్‌చార్జి తిరువీధుల బాబుమాదిగ, ఒంగోలు నగర ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు ప్రభుదాస్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు జంద్రాజుపల్లి ఆంజనేయులు మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 7వ తేదిన హైదరాబాద్‌లో జరిగే లక్షడప్పులు, వేలగొంతుల భారీ మహాసభకు భారీగా మాదిగ సోదరులు హాజరుకావాలని ఎంఆర్‌పిఎస్ నగర అధ్యక్షుడు ప్రభుదాస్ మాదిగ పిలుపునిచ్చారు. ప్రతి మాదిగ సోదరుడు డప్పులతో తరలిరావలని కోరారు. ఒంగోలు నగరంలో భారీగా జనసమీకరణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ సుదీర్ఘ ఉద్యమానికి అన్ని రాజకీయ పక్షాలు, కులసంఘాలు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ సభ కార్యక్రమానికి కూడా అన్ని రాజకీయ, కుల సంఘాలకు ప్రత్యేక ఆహ్వానం పంపగా వారి సంపూర్ణ మద్దతు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గద్దల రమేష్, కంభంపాటి రాజబాబు, మెత్తాళ్ళ రవికుమార్, బుట్టి కార్తీక్, తేళ్ళ తేజ, డి. దినేష్, గుంటూరి రజిని, గంగవరపు అంకయ్య, రాయపాటి సుబ్బారావు, పాలపర్తి పౌలు, మెత్తాళ్ళ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 30)

మండల కేంద్రమైన ఉలవపాడులో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉలవపాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్యవైశ్యులందరూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు బలసా సురేష్ కుమార్, సెక్రటరీ పొన్నూరు రామాంజనేయులు, జాయింట్ సెక్రెటరీ దివ్యనందగుప్త, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




**CHANGE OF NAME**

I, **OBULASETTY RADHAKRISHNA DASS** S/o.Late. **KUSUMA HARI PRASAD** (Old Name), resident of D.No.10-100, **Viswanadha Puram,** Podili, Prakasam District Pin- 523240. Andhra Pradesh, India, I have changed my father name **KUSUMA HARI PRASAD** (Old Name) to **KUSUMA HARA PRASAD** (New Name) Hereafter my father name is **KUSUMA HARA PRASAD** (New Name) .for all Future Purposes

**CHANGE OF NAME**

I, **OBULASETTY RADHAKRISHNA DOSS** (Old Name), S/o.Late.**KUSUMA HARA PRASAD** resident of D.No.10-100, **Viswanadhapuram,** Podili, Prakasam District - 523240. Andhra Pradesh, India, I have changed my name as **OBULASETTY RADHAKRISHNA DASS** (New Name), S/o. **KUSUMA HARA PRASAD** Hereafter my name is know as **OBULASETTY RADHAKRISHNA DASS** (New Name) S/o. **KUSUMA HARA PRASAD.**

# అహింసతో స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)



అహింసతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు గాంధీజీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలు గాంధీరోడ్డులోని గ్రామచావడి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, పలు సంఘాల నేతలు, జిల్లా అధికారులతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలకు సేవలకు గుర్తింపుగా ఆయనను మనం జాతిపితగా గౌరవించుకుంటున్నామన్నారు.ఆయన మరణం బాధకరమన్నారు. ఆయన చూపిన బాటలో మనమందరం నడవాలన్నారు. నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న వాట్సాప్ సేవలపై మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందచేయడానికి దీనిని ప్రారంభిస్తున్నామన్నారు. నేడు ప్రతిఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ఉందని దీని ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, నగర డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, నగరపాలక కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, తదితర అధికారులు ఉన్నారు.





**దస్తావేజులు పోయినవి**

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన పెనుమాక వెంకటరత్నం (తండ్రి) సుదర్శనం, అను వారికి సంబంధించిన ఒరిజనల్ ఇంటి డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెంబర్. 944/2000. ఆర్ ఎస్ నెంబర్. 238-263 చదరపు గజముల స్థలము డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము.

ఇట్లు
పి వెంకట రత్నం
ఫోన్ నెం. 7981248889,
95032471307

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కావూరి దయానందం వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 30)
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో కావూరి దయానందం వర్ధంతి సందర్భంగా స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో దయానందం సతీమణి షకీలా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేదలకు అన్నదానాన్ని అందించారు. ఈ సందర్భంగా స్నేహా హస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు మాట్లాడుతూ దయానందం (ఏపీఎం డీఆర్‌డీఏ) హనుమంతునిపాడులో తను సేవలను అందిస్తూ అకాల మరణం పొందినందుకు చింతిస్తున్నామని, వారి యొక్క సేవలను కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారి సతీమణి పేదలకు భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు ఇలానే ప్రతి ఒక్కరూ వారి కుటుంబంలోని శుభకార్యాల సమయంలో పేదలను గుర్తించుకొని వారికి సేవ చేసే సంకల్పాన్ని అలవర్చుకోవాలన్నారు ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల కోసం ఎంతోమంది ఆశగా ఎదురు చూస్తుంటారని అలాంటి వారి కోసం సహాయం చేసేందుకు ప్రతి ముందుకు రావాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో దయా నందం కుటుంబ సభ్యులు, వారి సతీమణి షకీలా, కనిగిరి డిపో అసిస్టెంట్ మేనేజర్ (పీ)సిజెఎస్ రాణి, స్నేహ హస్తం సభ్యులు వెంకటేశ్వర్లు, బేబీ రాజ్, నారాయణ, భాస్కర్ కాసిం, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 30)
పామూరు పట్టణం నందు గురువారం బాలసుబ్బయ్య నగరంలో మండల పరిషత్ పాఠశాల నందు నూతనంగా దాతల సహాయంతో ఏర్పాటు చేసిన సి సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, ఎల్ఎన్‌పురం ఎంపీటీసీ బొల్ల నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఆకుపాటి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు సృజనాత్మక విద్యను బోధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఎంఈఓ పద్మ, గొల్ల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రామస్వామి కోటిరెడ్డి, నీరుకట్టు నాయిబ్ రసూల్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమం నిర్వహణకు ఆదాల రూ.50,000 విరాళం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 30)
నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సతీమణి శ్రీమతి ఆదాల వింధ్యవలమ్మ జన్మదినం సందర్భంగా గురువారం నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్‌లోని గీతామాయి వృద్ధుల ఆశ్రమం నిర్వహణ కోసం రూ. 50 వేలను నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆశ్రమం వృద్ధుల సమక్షంలో నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, బదెపూడి రవీంద్ర, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, నాని, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు నిధులు పెంచాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 30)
ఆల్ ఇండియా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) పిలుపులో భాగంగా ఈరోజు ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతున్న కేంద్రబడ్జెట్ లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని, ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు అంగన్వాడి వర్కర్స్ ను మూడవ తరగతి ఉద్యోగులుగా, హెల్పర్స్ ను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, పెన్షన్ ఇవ్వాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులకు రిప్రజెంటేషన్ ఇవ్వమని ఆల్ ఇండియా కమిటీ పిలుపునిచ్చారు. అందులో భాగంగా శుక్రవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి పి ఎ రామకృష్ణ కి ప్రకాశం జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)తరపున మా సమస్యలను పార్లమెంటులో చర్చించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అర్జీలోని సమస్యలను యంపి దృష్టికి తీసుకెళ్ళి పార్లమెంటులో చర్చ జరిగేలా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, ఒంగోలు ప్రాజెక్టు అధ్యక్షురాలు జే పద్మావతి, అంగన్వాడీలు కృప, పద్మావతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల పట్టభద్రుల

### ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

### ఎన్నికల కోడ్ నియమాలను అందరూ పాటించాలి

### తహసీల్దార్ సురేష్




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 30)
ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయినట్లు తహసీల్దారు సురేష్ నాయక్ తెలిపారు. బుధవారం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. వినుకొండ టౌన్, వినుకొండ మండలంలో ఓటు హక్కు కలిగిన పట్టబద్ర పురుషులు 2501 మంది, 1432 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు.టౌన్ ,రూరల్ లో మొత్తం 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించిన పువ్వాడి వెంకటేశ్వర్లు, యూరవ శ్రీనివాసులు, బొల్ల నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 30)
గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా పామూరు పట్టణంలోని సిఎస్పురం రోడ్డు నందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెంట నరసింహారావు, కొండిశెట్టి రమణయ్య ,వై రహీముల్లా,బండ్ల నారాయణ, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, డివి మనోహర్, తడికి మళ్ళ సుబ్బారావు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

### కమిషనర్ పి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 29)
ఓ బి ఎం ఎం ఎస్ లో భాగంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7వ తేదీలోపు స్వయం ఉపాధి రుణాలకు పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ పి శ్రీనివాసులు ఓ ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు దరఖా స్తులు పరిశీలిస్తారన్నారు. 12 నుంచి 14వ తేదీ వరకు అధికారులు, కమిషనర్లు, బ్యాంకర్లు సంయుక్త పరిశీలన చేపడతారని పేర్కొన్నారు. లబ్దిదారుల ఎంపికకు సంబంధించి 21 నుంచి 23వ తేదీ వరకు కలెక్టర్ వద్ద ఆమోదం తీసుకోనున్నట్లు తెలిపారు. 26 నుంచి 28వ తేదీ వరకు బ్యాంకులకు రాయితీ విడుదల, మార్చి 6 నుంచి 9వ తేదీ వరకు లబ్దిదారులకు రుణం విడుదల చేయనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## పొదిలిలో క్షుద్రపుత్ర మూవీ ప్రారంభం

### క్లాప్ కొట్టి ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 30)
పొదిలి పట్టణంలోని రథం రోడ్‌లో ఉన్న షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో గురువారం క్షుద్ర పుత్ర మూవీ సెకండ్ షెడ్యూల్ ప్రారంభించారు. ఈ సినిమా ప్రారంభానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం క్లాప్ కొట్టి మూవీ షెడ్యూల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా మందిర కమిటీ సభ్యులు, చిత్ర దర్శకుడు బాబు, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 47వ వార్షికోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 30)
మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం 47వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఉలవపాడు ఎంఈవో1, ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం కె శివనాగేశ్వరరావు, పెదపట్టపుపాలెం హెచ్ఎం ఎస్‌కె సలీం భాషా, చాకిచర్ల హెచ్ఎం కె జనార్ధనరావు హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం కళాశాల అకడమిక్ ఆన్యువల్ రిపోర్ట్ ను సీనియర్ లెక్చరర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది జ్యోతి, రఫీ, గంగాభవాని, హనుమంతరావు, సుబ్బాచారి, శ్రీనివాసులు, సుభాషిణి, మాధవరెడ్డి, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, వల్లూరయ్య, రాము, రత్తమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. మధ్యాహ్నం నుంచి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.





